# ఏలన-పాలన

ప్రయాగ రామకృష్ణ



# లాలన-పాలన

## కావ్యేతిహాసాల రాజనీతిసారం

ప్రయాగ రామకృష్ణ

**ఆలన-పాలన**

కావ్యేతిహాసాల రాజనీతిసారం

**ప్రయాగ రామకృష్ణ**

ప్రథమ ముద్రణ : జనవరి, 2011

ముఖచిత్రం,
లోపలి బొమ్మలు : బాపు
వెల : రూ. 150/-

ప్రతులు : 1000



ప్రతులకు : ప్రయాగ రామకృష్ణ
12-2-828/ఏ/11, అంబా గార్డెన్స్
మెహిదీపట్నం, హైదరాబాద్-500 028
ఫోన్: 040-23526555 సెల్: 9849990107
e-mail ID: prayagaramakrishna@gmail.com



ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్
విద్యానగర్, హైదరాబాద్-44
ఫోన్:040-27618261

**విశాలాంధ్ర బుక్ హౌస్ (అన్ని శాఖలు)** **నవోదయ బుక్‌హౌస్** ఆర్యసమాజ్ మందిర్ ఎదురుగా, బడీచౌడీ, హైదరాబాద్ **నవయుగ బుక్‌హౌస్,** కోఠి, హైదరాబాద్ **సాహిత్యనికేతన్,** కేశవనిలయం, బర్కత్‌పుర, హైదరాబాద్ **తెలుగు బుక్‌హౌస్,** ఆర్యసమాజ్ మందిర్ ఎదురుగా, బడీచౌడీ, హైదరాబాద్ **ప్రజాశక్తి బుక్‌హౌస్ (అన్ని శాఖలు)** **నవోదయ పబ్లిషర్స్,** ఏలూరురోడ్, విజయవాడ **న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్,** ఏలూరురోడ్, విజయవాడ.



© అన్ని హక్కులూ రచయితవి.

ఈపుస్తకం ఇలా మీ హస్తభూషణం కావడానికి కారణభూతులైన
శ్రీ ఉంగుటూరి వెంకటకృష్ణయ్య శేషమ్మ గారల కుమారుడు
**సత్యనారాయణరావు గారికి** హృదయపూర్వక కృతజ్ఞతలు

ముఖచిత్రాన్ని శోభాయమానంగా చిత్రించి బాపు గారికి

ఈ కథాప్రసంగాలలో కొన్నింటిని మొదట ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో ధారావాహికగా ప్రచురించిన వసంతలక్ష్మిగారికి

ఈ పుస్తకంలోని నెరసుల్ని పరిష్కరించి లోటుపాట్లను సవరించిన ఘంటశాల నిర్మలకు

పుస్తకాన్ని అందంగా ముస్తాబు చేసిన మిత్రుడు షకీల్ అహ్మద్‌కు

హృదయపూర్వక ధన్యవాదాలు

ప్రయాగ రామకృష్ణ

## ఇదీ క్రమం


1. రాజనీతిని రచించింది బ్రహ్మ ........ 1
2. రాజు ఆత్మ - ప్రజలు శరీరం ........ 7
3. రాజులకేదీ వ్యసనం కాకూడదు........ 13
4. ఏలికను చూసి ఆలిని తెచ్చుకో!........ 19
5. నమ్మిక కూడదు - అపనమ్మకం అసలు కూడదు ........ 25
6. రాజు ప్రజలకు వెలుగునివ్వాలి ........ 31
7. రాజదోషాలు పధ్నాలుగు ........ 37
8. రాజులకు శీలం ముఖ్యం ........ 43
9. మంత్రులూ - రాజ్యతంత్రమూ ........ 49
10. వార్ధక్యంలో వానప్రస్థం........ 57
11. గౌరవజీవనం రాజు బాధ్యతే ........ 63
12. లక్ష్యాన్ని వీడనివాడే నేత........ 71
13. అర్థసంపద బాగుంటే అన్నీ బాగుంటాయి ........ 77
14. జంతువులనుంచీ జయహో పాఠాలు! ........ 83
15. ప్రజల సుఖసంతోషాలే అభివృద్ధికి గీటురాయి ........ 89
16. అనుసరణీయం రామపథం ........ 95
17. ఒట్టొట్టి వాగ్దానాలు వద్దేవద్దు ........ 99
18. న్యాయం ధర్మం పాటించినవాడే ప్రభువు ........ 105
19. ఉత్తరకుమార ప్రజ్ఞలు ........ 117

20. తప్పును ఉపేక్షించడమూ తప్పే! ..................................... 125

21. విజయాలను సమాజపరం చేసేవారే విజేతలు ..................... 131

22. మరక మంచిదే! ..................................... 137

23. సోషల్ ఎంట్రప్రెన్యూర్స్ ..................................... 145

24. ఆపదవేళల ఆకటివేళల... ..................................... 153

25. మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోండి ..................................... 159

26. హ్యూమన్ కాపిటల్ ..................................... 167

27. పాలకులు దానకర్ణులు కావాలి ..................................... 177

28. పురహితగాములు పురోహితులు ..................................... 185

29. సుపరిపాలన ..................................... 191

30. గోరువెచ్చని జ్ఞాపకం ..................................... 199

# 1

ప్రజలనేలే ప్రభువులు కర్తవ్యపాలన కోసం ఎన్ని త్యాగాలు చెయ్యవలసివచ్చినా, ఎంతటి కష్టాల్ని అనుభవించాల్సి వచ్చినా చలించకూడదు. వ్యక్తిగత లాభాలు, ప్రయోజనాలు ముఖ్యం కాదు. దేశ శ్రేయం, ప్రతిష్ట ముఖ్యం అనుకోవాలి. నిజజీవితంలోనూ ప్రజాజీవితంలోనూ సర్వోత్కృష్టమైన నియమాలను ఏర్పరచుకోవాలి.

భారతంలో ఉంది: కృతయుగంలో రాజనేవాడుండేవాడే కాదుట. ధర్మాన్ననుసరించి ఒకరికొకరు రక్షకులై ఉండేవారట. కాని రానురాను అధర్మం పెరిగింది. లోభం, కామం, ఈర్ష్య, అసూయలు పెరిగాయి. మనుషులందరూ అపమార్గాన పడ్డారు. సత్కర్మలన్నీ చెడిపోవడంతో దేవతలు దుర్బలులయ్యారు. దానితో వారంతా బ్రహ్మదేవుడి దగ్గరకు పరుగెత్తి ఎలాగైనా మానవలోకాన్ని ఉద్ధరించి ధర్మాన్ని నిలబెట్టమని ప్రార్థించారు. అప్పుడు బ్రహ్మ ప్రజానురంజకంగా పాలన చేయడానికి అనుసరించాల్సిన ధర్మాలను వివరిస్తూ రాజనీతిశాస్త్రాన్ని రచించాడు. అన్వీక్షకి (తర్కం), త్రయీ (మూడు వేదాలు), వార్త (గతంలో వ్యవసాయం, వాణిజ్యం, పశుపాలనం, పాడిపంటలే బతుకుతెరువుకు ప్రధాన మార్గాలు. వాటివల్లే సమాజాభివృద్ధి జరుగుతుంది. వాటినే 'వార్త'గా వ్యవహరించేవారు) దండనీతి అనే రాజనీతులు, ధర్మార్థ కామ మోక్షాలు కలిగించే విషయాలు చెపుతూ మొత్తం నూరు వేల అధ్యాయాలు గల గ్రంథం రాశాడాయన. దీని ప్రకారం నడుచుకుంటే మానవలోకం పవిత్రమౌతుందని చెప్పాడు.

కాని అంత పెద్ద గ్రంథం చదవడానికి ప్రజలకు బుద్ధీ ఆయువూ చాలవని దాన్ని సంగ్రహించి పదివేల అధ్యాయాలుగా చేశాడు విశాలాక్షుడు. పరమేశ్వరుడే వేరేరూపంలో బ్రహ్మ నుదుటనుండి పుట్టి ఆ పేరు పెట్టుకున్నాడు. ఆ శాస్త్రానికి విశాలాక్షం అని పేరు. తర్వాత ఇంద్రుడు దాన్ని ఐదువేలు చేశాడు. శుక్రుడు వెయ్యి అధ్యాయాలు చేశాడు. అలా అవతరించింది మన మొట్టమొదటి రాజనీతి శాస్త్రం.

ఆ తరువాత దేవతలంతా విష్ణుదేవుడి దగ్గరకు వెళ్ళి రాజనీతిశాస్త్రాన్ని అనుసరించి ప్రజారక్షణ చేసేవాణ్ణి ఒకరిని ఇమ్మని అడిగారు. ఆయన తన తేజంతో 'విరజు' డనే మానసపుత్రుణ్ణి ఇచ్చాడు. కాని అతను ప్రభువవడానికి, రాజ్యమేలడానికి ఒప్పుకోలేదు. భూలోకానికి రావడానికే ఇష్టపడలేదు. తపస్సు

చేసుకుంటూ కాలం గడిపాడు. అతని కొడుకు కర్దముడు కూడా రాజ్యపాలనకు అంగీకరించలేదు. కర్దముడి కొడుకు అనంగుడు మాత్రం రాజనీతిశాస్త్రాన్ననుసరించి రాజ్యపాలన చేశాడు. కాని ఆ తరువాత వచ్చిన వేనుడనే రాజు మాత్రం రాగద్వేషాలకు లొంగి అనేక అక్రమాలకు పాల్పడి ప్రజలకు విరుద్ధుడయ్యాడు. వేనుడు యజ్ఞయాగాలను నిషేధించడమే కాక దానధర్మాలను కట్టడి చేశాడు. 'నేనే దేవుణ్ణి, నేనే యజ్ఞకర్తను, యజ్ఞభోక్తను, నేనే పూజ్యుణ్ణి, అన్నీ నాకే చెందాలి' అని అధర్మ ప్రేలాపనలు చేశాడు. మునులందరినీ తూలనాడాడు. వారంతా కోపోద్రిక్తులై మంత్రించిన దర్భతో అతన్ని హతమార్చారు. ఫలితంగా పాలించే ప్రభువు లేక రాజ్యం అరాచకమయింది. దొంగలపాలైంది.

అప్పుడు మహామునులంతా యోచన చేసి వేనుడి ఎడమచేతిని మథించారు. నల్లని శరీరం ఎర్రని కళ్ళూ గల ఒక పొట్టివాడు పుట్టాడు. వాణ్ణి మునులు అరణ్యంలో విడిచిపెట్టారు. తర్వాత ఆ మునులు వేనుడి కుడి బాహువుని మథించారు. కవచం, విల్లూ బాణాలూ ధరించి, వేదవేదాంగాలు, ధనుర్వేదం అభ్యసించిన అందగాడొకడు పుట్టాడు. అతనే వైన్యుడు. అతనే పృధుచక్రవర్తి. అతను పుట్టగానే అతని అరచేతిలోని చంద్రరేఖను చూసి శ్రీ మహావిష్ణువు అంశతో జన్మించాడని బ్రహ్మ ఆనందపడ్డాడు. స్వయంగా బ్రహ్మే ఆ పసివాణ్ణి చక్రవర్తిగా పట్టాభిషిక్తుణ్ణి చేశాడు. అప్పుడు ఆయన పైతా మహాయాగమనే ఒక యాగం చేశాడు. అందులోంచి సూతమాగధులు పుట్టారు. అక్కడ ఉన్న మునులు 'రాజుగారిని పొగడండి' అని వారిని ఆదేశించాడు.

'ఇప్పుడే కదా ఇతను పుట్టింది. ఏం ఘనకార్యాలు చేశాడని పొగడాలి?' అన్నారు సూతమాగధులు.

'రాజయ్యేవాడు, రాజు కాదలచుకున్నవాడు ఎటువంటి సుగుణాలు కలిగి వుండాలో, ఎలాంటి పనులు చేస్తే మంచిదో, ఎలాంటి పనులు చేయకుండా ఉంటే మంచిదో తెలియచెబుతూ ఆ విధంగా నడుచుకోమని చెప్పండి' అన్నారు మునులు.

'రాజు సత్యవాది, సత్యప్రతిజ్ఞుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, లజ్జాస్వభావుడు, దయావంతుడు, మితభాషి, ప్రియభాషి, పెద్దలను గౌరవించేవాడు, ధర్మతత్వాలన్నీ తెలిసినవాడు, స్నేహశీలి, సాధుసమ్మతుడు, దుష్టశిక్షకుడు, శిష్టరక్షకుడు, వీరుడు, ధీరుడు, శూరుడు, శీలవంతుడు, సుగుణశీలి కావాలి' అని సూతమాగధులు స్తుతించారు.

వైన్యుడు సూతమాగధులు చెప్పిన సుగుణాలన్నిటినీ గుర్తుపెట్టుకుని తదనుగుణంగా నడుచుకుంటానని మునులకు మాట ఇచ్చాడు. మునులు సంతోషించారు. వెంటనే దేవతలు, మునులు కలిసి ఆ పిల్లవాడికి అభిషేకం చేశారు. అతనికి శుక్రాచార్యుడు పురోహితుడయ్యాడు. గర్గుడు జ్యోతిష్కుడయ్యాడు. భూమి, పర్వతాలు, సముద్రాలు మానవరూపంలో వచ్చి అతన్ని సేవించాయి. ఇంద్రుడు ఐశ్వర్యం, మేరుపర్వతం, బంగారం ఇచ్చాడు. కుబేరుడు తరగని సంపదలిచ్చాడు. అతని ఏలుబడిలో ప్రజలు ఏ భయాలూ లేక హాయిగా ఉన్నారు.

రాజధర్మాల గురించి మహాభారతంలో భీష్ముడు ధర్మరాజుకు చెప్పాడు-

క్షతులను - అంటే పడ్డవాళ్ళనూ దెబ్బతిన్నవాళ్ళనూ రక్షిస్తాడు గనుక క్షత్రియుడనీ, ప్రజలను రంజింపచేస్తాడు గనుక రాజనీ రాజ్యాలేలే ప్రభువులకు పేర్లు వచ్చాయి. రాజనేవాడు ఒకడు ఉండడం, రాజ్యం స్థాపించడం, ప్రజలంతా అతని మాట మీరకుండా వుండడం అన్నవి విష్ణుదేవుడి అభీష్టాలు. ఆయన అంశ రాజులందరిలోనూ ఉంటుంది. అందుకే రాజు దేవుడిలాంటి

వాడయ్యాడు. లోకమంతా ఒకరి వశమై ఉండడమన్నది దైవాంశ ఉంటేనే సంభవిస్తుంది.

ప్రజలనేలే ప్రభువులు కర్తవ్యపాలన కోసం ఎన్ని త్యాగాలు చెయ్యవలసివచ్చినా, ఎంతటి కష్టాల్ని అనుభవించాల్సి వచ్చినా చలించకూడదు. వ్యక్తిగత లాభాలు, ప్రయోజనాలు ముఖ్యం కాదు. దేశ శ్రేయం, ప్రతిష్ట ముఖ్యం అనుకోవాలి. నిజజీవితంలోనూ ప్రజాజీవితంలోనూ సర్వోత్కృష్టమైన నియమాలను ఏర్పరచుకోవాలి. స్వప్రయోజనాల కోసం, స్వార్థం కోసం సమాజహితాన్నీ, దేశక్షేమాన్నీ పణంగా పెట్టకూడదు. రాజులు నిష్కళంకంగా వుండాలి. ఏ ఒక్కరికో లాభం చేకూర్చే పనులు, ఎందరికో నష్టం కలిగించే పనులు అసలు చెయ్యకూడదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Alana+Palana**

* * *